నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శనివారం 4 నవంబర్ 2023 SATURDAY, NOVEMBER 4, 2023 | JAGTIAL | పేజీలు PAGES : 12



## ఈ గడ్డమీద పుట్టిన బిడ్డను..
## మీ నమ్మకాన్ని నిలబెడతా..

నేను ఈ గడ్డమీద పుట్టిన బిడ్డను. మీ బిడ్డను. 20 ఏండ్ల నుంచి మీతో కలిసి ఉన్న. మీరు పీల్చిన గాలే నేనూ పీల్చిన. మీలో ఒకడిగా ఉన్న. మీకు నేను కావాలా..? పరాయి బిడ్డ కావాలా..? నా అక్కాచెల్లెళ్లు.. అన్నాదమ్ముల్లు ఆలోచించాలె. మీరు ఒకరిని నమ్మి ఎంపీగా అవకాశం ఇచ్చారు. ఆయన ఈ ఐదేండ్లలో మనకు చేసిందేంటయ్యా అంటే.. గుండు సున్న. ఒక్క పనీచేయలే. నాపై విశ్వాసంతో కేసీఆర్ సర్ నాకు ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు సంతోషంగా ఉంది. ఆ నమ్మకాన్ని వందశాతం నిలబెడతానని నా నియోజకవర్గ ప్రజల సాక్షిగా వాగ్దానం చేస్తున్న.

**- కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల**



# బీడీ కార్మికులందరికీ పింఛన్

వచ్చే మార్చి నుంచే రూ.3016 ఇస్తాం..
ఆ తర్వాత రూ.ఐదు వేలకు పెంచుతాం

**మీ ఓటు తలరాతను మారుస్తది..**
**ఆలోచించి వేయండి..**



కోరుట్ల: ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేషజనవాహిని, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

2లో

**బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే ● దుబ్బాకలో బీడీ, చేనేత కార్మికుల ఇండ్లలోనే ఉండి చదువుకున్నా**
**మీ కష్టాలు, కన్నీళ్లు చూసినా.. అందుకే ఎవరూ అడుగకున్నా పథకాలు తెచ్చా**
**నేతన్నల సంక్షేమంపై మరింత దృష్టి ● సిరిసిల్ల మాదిరి ప్రతి కార్మికుడికీ ఉపాధి కల్పిస్తాం**
**అప్పట్లో వరదకాలువకు తూములు పెట్టుకోలేని దుస్థితి ఉండే ● కానీ ఈ రోజు బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నం**
**నాడు బండలింగాపూర్‌ను మండలం చేస్తనన్న.. చేసిన ● కోరుట్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

'బీడీ, చేనేత కార్మికుల కష్టాలు, కన్నీళ్లు తెలుసు. నేను విద్యార్థిగా ఉన్న టైంలో చేనేత, బీడీ కార్మికుల ఇంట్లో ఉండి చదువుకున్న. వాళ్ల బాధలు కండ్లారా చూసిన. అందుకే ఎవరూ అడగకున్నా నాకు నేనే బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన. ఇప్పుడు ప్రతి నెలా ₹2016 ఇస్తున్న. దేశంలో బీడీ కార్మికులు ఉన్న 19 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. అయితే వస్తున్న విజ్ఞప్తుల మేరకు ప్రావిడెంట్ ఫండ్‌తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇస్తం. వచ్చే మార్చి నుంచి ₹3016 అందిస్తం. ఆ తర్వాత ₹5వేలకు పెంచుతం' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. శుక్రవారం కోరుట్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. నేతన్న సంక్షేమంపైనా మరింత దృష్టి పెడతామని, మరింత బడ్జెట్‌ను కేటాయించుకొని సిరిసిల్ల మాదిరి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చిన కల్వకుంట్ల సంజయ్‌ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

**- జగిత్యాల, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)**

## కల్వకుంట్ల సంజయ్‌ను పెద్ద మనసుతో ఆశీర్వదించండి

కల్వకుంట్ల సంజయ్ చాలా మంచి వ్యక్తి. నా బిడ్డలాంటోడు. నేను ఉద్యమంలో నిరాహార దీక్ష చేపట్టినప్పుడు ప్రతి నిమిషం నావెంట ఉన్నడు. నా ప్రాణాలు కాపాడిండు. యువ నాయకుడు, విద్యావంతుడు. చాలా పెద్ద డాక్టర్. ఆయన కోట్లు సంపాదించుకోవచ్చు. కానీ, ఆయనకు ఈ ప్రాంతం అంటే ఇష్టం. అందుకే పుట్టిన గడ్డకు సేవ చేయాలని మీ ముందుకు వచ్చిండు. మీరందరూ పెద్ద మనసుతో ఆశీర్వదించండి. భారీ మెజార్టీతో గెలిపించండి.

**- ముఖ్యమంత్రి కేసీఆర్**

## కోరుట్ల గడ్డపై
# జన ప్రభంజనం

**అధినేత కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్**

కోరుట్ల గడ్డపై అధినేత కేసీఆర్‌కు జనం బ్రహ్మరథం పట్టింది. నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రభంజనంలా తరలివచ్చింది. పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా పోటెత్తింది. గుండె లోతుల్లో దాచుకున్న ప్రేమను సభాసాక్షిగా గులాబీ బాస్ ముందు ప్రదర్శించింది. 'మేమంతా మీ వెంటే' అంటూ చెప్పడమే కాదు, 'డాక్టర్ సంజయ్ కల్వకుంట్లదే విజయం' అంటూ చాటి చెప్పింది. కోరుట్ల పట్టణం పెద్దగుండు ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభా వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ మెట్‌పల్లి, కోరుట్లతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూనే.. సమైక్య రాష్ట్రంలో జరిగిన అన్యాయం, అనుభవించిన కష్టాలు, స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని కండ్లకు కట్టినట్లుగా వివరించారు. నాటి, నేటి పాలనలపై గ్రామాల్లో చర్చ పెట్టాలని పిలుపినిచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలువాల్సిన ఆవశ్యకతను విప్పిచెబుతూనే.. ఎమరుపాటుతో ఇతర పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణకు జరిగే నష్టాన్ని కండ్ల ముందుంచారు. మరోవైపు ఓటు విలువ గురించి చెప్పిన ఆయన, ఎలా వినియోగించాలో.. ఎవరికి, ఎందుకు వేయాలో అర్థమయ్యేలే చెప్పగా.. సభికుల నుంచి విశేష స్పందన వచ్చింది. కొత్తగా నమోదైన బీడీ కార్మికులందరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించడంతో సభ ఒక్కసారిగా దద్దరిల్లింది. కోరుట్ల గడ్డపై చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో సభ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ కనిపించింది.

**- కరీంనగర్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ జగిత్యాల (నమస్తే తెలంగాణ)**

మధ్యపేజీలో..

### దళితుల ఆత్మబంధువు
## సీఎం కేసీఆర్

**ధర్మపురి అంతటికీ దళితబంధు ఒకేసారి ఇస్తామని ప్రకటించడం వరం**
**హుజూరాబాద్ తరహాలో అమలు చేస్తామనడం హర్షనీయం**
**దళితుల పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**
**ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్**



ధర్మపురి : మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

12లో

### అక్కడ ఇవ్వనోళ్లు..
## ఇక్కడ ఇస్తరా..?

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.వెయ్యికి మించి పింఛన్ లేదు
- వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే
- గెలిచేదాక ఓ మాట.. గెలిచిన తర్వాత ముంచుడే
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్

12లో